సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 42 | శనివారం 07.11. 2026 | పేజీలు :4 | వెల: 2

స్టాక్ మార్కెట్‌లో లాభాల జాతర!



- ఒక్కరోజే 1,718 పాయింట్లు దూసుకెళ్లిన సెన్సెక్స్
- మళ్లీ 25 వేల మార్కును అధిగమించిన నిఫ్టీ
- వరుసగా ఏడో రోజూ లాభాల్లో ముగిసిన దేశీయ సూచీలు
- భారీగా కొనుగోళ్లకు దిగిన విదేశీ సంస్థాగత మదుపర్లు
- ఒక్కరోజే రూ.14,975 కోట్ల విదేశీ పెట్టుబడులు
- బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్లకు భారీగా కొనుగోళ్ల మద్దతు

మరో అవకాశం!

ఓటు గల్లంతైన వారికి ఈసీ మరో చాన్స్!

ముసాయిదా జాబితాలో పేరు లేకున్నా చేర్చుకునే అవకాశం

గ్లోబల్ వాల్యూ క్రియేషన్ కేంద్రంగా హైదరాబాద్

- కంపెనీల కార్యకలాపాల విస్తరణకు సహకారం
- టెక్నాలజీ అభివృద్ధి కేంద్రాలుగా జీసీసీలను తీర్చిదిద్దుతాం

హైదరాబాద్ సూర్యోదయ వార్త

గ్లోబల్ వాల్యూ క్రియేషన్‌కు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. న్యూయార్క్ కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్థలకు టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాఫ్ట్‌వేర్, డేటా, అనలిటిక్స్ సేవలు అందించే పికో టెక్నాలజీ ఇండియా కార్యాలయాన్ని హైటెక్ సిటీలో శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. గ్లోబల్ కంపెనీలు తమ కీలక కార్యకలాపాలు, పరిశోధన, ఉత్పత్తుల అభివృద్ధికి హైదరాబాద్‌ను తమ గమ్యస్థానంగా మార్చుకునేలా అన్ని విధాలా అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో పికో సంస్థ ప్రతినిధులతో హైదరాబాద్‌లో పెట్టుబడులు, సంస్థ విస్తరణపై జరిగిన చర్చలు కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉందన్నారు.హైదరాబాద్‌లో గ్లోబల్ కంపెనీల కార్యకలాపాల విస్తరణకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఏడాది వ్యవధిలో హైదరాబాద్‌లో 100 కొత్త జీసీసీలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం సంప్రదాయ సేవలకే పరిమితం చేయకుండా గ్లోబల్ టెక్నాలజీ అభివృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్, అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర రంగాల్లోనూ కీలక పాత్ర పోషించేలా వాటికి మార్గనిర్దేశం చేస్తున్నామన్నారు. 30కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పికో సంస్థ 350కి పైగా సంస్థలకు సేవలు అందిస్తోందన్నారు. పికో టెక్నాలజీ హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించడం ద్వారా స్థానిక యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పికో టెక్నాలజీ వ్యవస్థాపకుడు, సీఈవో జారోడ్ యూస్టర్, సీఐవో సీతారాం గొర్రె, చీఫ్ పీపుల్ ఆఫీసర్ మాట్ నార్మన్ తదితరులు పాల్గొన్నారు.



పుష్కర పనుల్లో జాప్యానికి తావొద్దు : మంత్రి అడ్లూరి ఆదేశం

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. ధర్మపురి తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న పుష్కర పనుల పురోగతిపై శుక్రవారం సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు, పుష్కర ఘాట్లు, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు, వైద్య సదుపాయాలు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు వంటి మౌలిక వసతులను సమగ్రంగా కల్పించాలని సూచించారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనులు, ప్రారంభం కావాల్సిన పనులు, వాటి అంచనా వ్యయం, గడువులతో కూడిన నివేదిక సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల నాణ్యతను పర్యవేక్షించాలని చెప్పారు. ఘాట్ల వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా సురక్షిత స్నానాలకు ఏర్పాట్లు చేయడంతోపాటు మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లపైనా దృష్టి సారించాలని పేర్కొన్నారు. ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పుష్కర పనుల కోసం సుమారు రూ.1,000 కోట్లు కేటాయించగా, ధర్మపురిలో రూ.226 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా సుమారు 470 మీటర్ల మేర కొత్త స్నాన ఘాట్ల అభివృద్ధి కూడా ప్రతిపాదించారు.

కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం

- మంటల్లో చిక్కుకుని నాలుగు బోగీలు దగ్ధం
- పంజాబ్‌లోని సరాయ్ బంజారా రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన
- అప్రమత్తమైన లోకో పైలట్.. సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు
- ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

వివరాలు 4లో..





దీపావళి వేడుకల్లో బాధ్యత అవసరం

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు!

- 12 నుంచి అంతర్జాతీయ భారత్ సమ్మిట్
- హైటెక్స్‌లో ప్రతిష్ఠాత్మక సదస్సుకు భారీ ఏర్పాట్లు
- 100 దేశాల నుంచి హాజరుకానున్న ప్రతినిధులు
- 450 మంది అంతర్జాతీయ ప్రముఖులకు ఆహ్వానాలు
- కేంద్ర మంత్రులు, ఎంపీ శశి థరూర్ సహా పలువురు ప్రముఖుల రాక
- దౌత్య, ఆర్థిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం

వంద దేశాలకు వేదికగా హైదరాబాద్!



అంతర్జాతీయ సదస్సులకు వేదికగా నిలుస్తున్న హైదరాబాద్ మరో ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నెల 12, 13, 14 తేదీల్లో మూడు రోజులపాటు నగరంలోని హైటెక్స్‌లో అంతర్జాతీయ భారత్ సమ్మిట్ నిర్వహించనున్నారు.



ప్రభుత్వ పథకాల లబ్ధికి ఓటర్ ఐడీ

బీజేపీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు!

- ఓటర్ల జాబితాల ఆధారంగా లబ్ధిదారుల ఎంపికపై అభ్యంతరం
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మరోసారి విమర్శలు
- జ్ఞానేశ్ కుమార్ పాత్రను ప్రశ్నించిన కాంగ్రెస్ అగ్రనేత
- కేంద్ర మంత్రి లలన్ సింగ్ వ్యాఖ్యలతో రాజకీయ దుమారం

కిమ్స్ ఆసుపత్రిలో పూణెం లక్ష్మీనర్సయ్యను పరామర్శించిన తూము చౌదరి

కొత్తగూడెం, (సూర్యోదయ వార్త)

కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పూణెం శ్రీనివాస్ తండ్రి పూణెం లక్ష్మీనర్సయ్య (ఆర్టీసీ రిటైర్డ్) ఇటీవల ప్రమాదవశాత్తు ఎడమ కాలి ఎముక విరిగి హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి ఆసుపత్రికి వెళ్లి లక్ష్మీనర్సయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.



మైనారిటీల అభ్యున్నతికి

పెద్దపీట

- సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం
- ఓల్డ్ సిటీ అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు
- ఉప ముఖ్యమంత్రి

2



ఆటోమోటివ్, ఈవీ రంగాల్లో పెట్టుబడులే లక్ష్యం

11న మంత్రి పొన్నం అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం!

25 మంది పారిశ్రామిక ప్రముఖులతో కార్యనిర్వాహక మండలి

2



మంగపేట కళాశాల్లో యువ సంవాద్ కార్యక్రమం..

ముఖ్యఅతిథిగా హాజరైన ములుగు జిల్లా

బీజేవైఎం అధ్యక్షులు- మాదరి శ్రీకాంత్..



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 06 (సూర్యోదయ వార్త)

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యువ సంవా దు -- విక్సిట్ భారత్ 2047 కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా యువమోర్చా ఆధ్వర్యంలో మంగపేట కళాశాలలొ శుక్రవారం యువ సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా బీజేవైఎం అధ్యక్షులు. మాదరి శ్రీకాంత్ హాజరై విద్యార్థులు, యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో యువత పాత్ర, దేశ అభివృద్ధిలో యువత బాధ్యత, నూతన ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలు, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్, దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై వివరంగా చర్చించారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువత కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు, రావుల జానకిరావు, బీజేవైఎం మండల అధ్యక్షులు, మూతి రవి, బీజేవైఎం తాడ్వాయి మండల అధ్యక్షులు ఇర్ప మనోజ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు, ఈర్ల మధు, కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, నిడదవోలు శ్రీనివాస్, బొల్లికొండ సాంబయ్య గౌడ్ నాయకులు పాల్గున్నారు.

పాఠశాల హెచ్ఎంగా తండ్రి... డీఎస్పీగా తనయుడు

తనయుడు సాధించిన విజయం తండ్రి ఆశయాలకు నిదర్శనం..

ములుగు. నవంబర్ 06(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



డీఎస్పీ శిక్షణ ను విజయవంతంగా పూర్తి చేసుకున్న మహేష్‌గౌడ్ ములుగు జిల్లాలో ప్రొబేషనరీ డీఎస్పీగా నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల పబ్లిక్ స్కూల్ హెచ్ఎంగా సేవలందిస్తున్న తండ్రి గిరిధర్‌గౌడ్. కృషి ప్రోత్సాహంతో తనయుడు పోలీస్‌శాఖలో ఉన్నత స్థాయికి చేరడం విశేషం. క్రమశిక్షణ. పట్టుదల తో లక్ష్యాన్ని సాధించిన మహేష్‌గౌడ్‌ను గ్రామస్తులు అభినందించారు. తండ్రి ఆశయాలకు తనయుడు సాధించిన విజయం నిదర్శనంగా నిలిచింది..

గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.6.80 కోట్ల నిధులు..

- ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా నాయకురాలు సీతక్క..
- పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



మంగపేట,నవంబర్ 06:(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండలంలోని గిరిజన గూడాల అభివృద్ధికి ట్రైబల్ వెల్ఫేర్ గ్రాంట్ ద్వారా ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం రూ.6.80 కోట్ల భారీ నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కకు పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మంగపేట మండలంలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.6.80 కోట్ల నిధులు కేటాయించడం పట్ల మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై మంత్రి చూపుతున్న ప్రత్యేక చొరవ,గిరిజన ప్రజల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు.మంత్రి సీతక్క నాయకత్వంలో మంగపేట మండలం అభివృద్ధి,సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతోందని,కేటాయించిన నిధులతో గిరిజన గూడాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడి గ్రామాల రూపురేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గిరిజన గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ,ప్రజల అవసరాలను గుర్తించి భారీగా నిధులు కేటాయించిన మంత్రి సీతక్కకు మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమరం సారయ్య,మాజీ ఎంపీటీసీ,ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలయ్య,బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ సున్నం ఆనంద్,కబ్బాక లక్ష్మణ్, కురసం రమేష్,కోరం లక్ష్మీపతి,పోదేం నాగేష్,కొమరం నాగేశ్వరరావు,కోరేం మొగిలి,చీమల శ్రీను,మోడెం సత్యం,యాలం నాగేష్,పునేం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

జన్మదిన వేడుకను సేవా కార్యక్రమంగా నిర్వహించిన చిన్నారి వేదార్త్

- విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ
- పుట్టినరోజు వేడుకల్లో ఆదర్శంగా నిలిచిన కుటుంబం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చర్ల. నవంబర్ 6.(సూర్యోదయ వార్త):



పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమంగా నిర్వహించి చిన్నారి గోగన్ వేదార్త్ ఆదర్శంగా నిలిచాడు. చర్ల మండలం కొయ్యూరు గ్రామానికి చెందిన చల్లగుండ్ల సతీష్, మనీషా దంపతుల ద్వితీయ కుమారుడు గోగన్ వేదార్త్ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని రేగుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల మధ్య వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారి వేదార్త్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, పెన్సిళ్లు, పెన్నులు మరియు ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులందరికీ చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేసి ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి, తమ పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా సతీష్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాక రాంబాబు మాట్లాడుతూ, సతీష్ కుటుంబం గతంలో కూడా పాఠశాల విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలను నిర్వహించి, వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందజేస్తూ సామాజిక బాధ్యతను చాటుకుంటోందని తెలిపారు. పిల్లల పుట్టినరోజులను విద్యార్థుల మధ్య జరుపుకుంటూ వారికి ఉపయోగపడే వస్తువులను అందించడం ఎంతో అభినందనీయమని, ఈ విధమైన కార్యక్రమాలు ఇతరులకు కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యులు కాక రాంబాబు, ఉపాధ్యాయులు వినయ్ కుమార్, సావిత్రి, పద్మావతి తదితరులతో పాటు సుమారు 50 మంది విద్యార్థులు, గ్రామస్తులు దుబ్బ సమ్మయ్య, కాక రాజ్యలక్ష్మి, ఇర్ప హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ సంఘ నాయకులు

- సూర్యోదయ వార్త., మంగపేట, (నవంబర్06)



ములుగు జిల్లా మంగపేట మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా మండలానికి విచ్చేసిన ఎస్ఐ మధుకర్ ని మండల అంబేద్కర్ సంఘం వారు మర్యాద పూర్వకంగా కలిశారు.అంబేద్కర్ సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం నాయకత్వంలో సంఘ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. శుభాకాంక్షలు చెప్పి, గౌరవంగా పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా సంఘం వారు మాట్లాడుతూ ప్రజలకు అన్యాయం జరిగితే సంఘం తరపున న్యాయం జరిగేలా పని చేస్తామని చెప్పారు. మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా చూడాలని కోరారు. ప్రజలకు మంచిగా సేవ చేయాలని చెప్పారు.కొత్త అధికారి మధుకర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర నరేష్, జిల్లా కోకన్వీనర్ బసారికారి హరికృష్ణ,మైప లాలయ్య, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి బుజ్జి, బూర్గుల సతీష్, మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి ఎల్లయ్య, ఎల్ పి కిరణ్, ఎల్ పి రవి,లొట్టి వినయ్, బోడ శివయ్య పాల్గొన్నారు.

బి.ఎన్.ఎస్2023 - (, బిఎన్ఎస్ఎస్ 2023. ఆదివాసి ప్రాంతాలలో అమలు విధానం

- చట్టాలు ఎలా పనిచేస్తున్నాయి వాటి యొక్క విధానాలు ఏమిటి?..
- సూర్యోదయ వార్త. ప్రత్యేక కథనం..

ములుగు. నవంబర్ 06 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఈ చట్టాలు పూర్తిగా వర్తించవు ఎందుకని అంటే షెడ్యూల్ ప్రాంతాల పరిపాలన విధానం వేరుగా ఉంటుంది అక్కడ బి. యస్. ఏ (ఎవిడెన్స్ యాక్ట్)అనేది అంతగా పరిగణంలోకి తీసుకోరు ఎందుకంటే ఆదివాసులో అక్షరాస్యత తక్కువగా ఉంటుంది లిఖిత పూర్వకంగా సాక్ష్య అధారాలు ఉండవు కాబట్టి ఓరల్ సాక్షాదారాలే ఎక్కువగా పరిగణంలోకి తీసుకుంటారు..ఆదివాసులకు ప్రత్యేకంగా 1874 జిల్లా ఏజెన్సీ చట్టాల ద్వారా వచ్చిన బ్రిటిష్ చట్టాల ద్వారానే 1924వ సంవత్సరంలో షెడ్యూల్ ప్రాంతాల సివిల్ కోర్టులు ఏర్పాటు చేసినారు. ఒకప్పుడు క్రిమినల్ కేసులు కూడా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించే అధికారం రెవెన్యూ అధికారులకే ఉండేది. 2004 సంవత్సరం వరకు అమలు చేసినారు. తరువాత జుడిషియల్ కోర్టులోనే క్రిమినల్ కేసులు పరిష్కారం చేస్తున్నారు. ఇలా 10 షెడ్యూల్ రాష్ట్రాలలో సివిల్ అండ్ క్రిమినల్ కేసులో వాళ్లకి ప్రత్యేకమైన కోర్ట్ ఇవ్వబడ్డాయి.

భారతీయ న్యాయ సంహిత 2023 (సివిల్ కోర్టులు).

షెడ్యూల్ ప్రాంతాలలో షెడ్యూల్ ప్రాంతాలలో సివిల్ కోర్టులు ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం గిరిజనేతుర్లు భూముల కోసం అలాగే వ్యాపారం మరియు వడ్డీ వ్యాపారం కోసం షెడ్యూల్ ఆదివాసి ప్రాంతాలకు వలస వచ్చినారు ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారం మరియు వడ్డీ వ్యాపారం చేసి అన్యాయంగా వాళ్ళ యొక్క భూములను ఆస్తులను తీసుకునేవారు. దీనివలన ఆదివాసులు గిరిజనేతుర్లపైన బ్రిటిష్ ప్రభుత్వాలపైన షెడ్యూల్ ప్రాంతాలలో తిరుగుబాటు చేశారు దాని ఫలితంగా షెడ్యూల్ ప్రాంతాలలో 1924 సంవత్సరంలో - సివిల్ కోర్టులను ఏర్పాటు చేయడం జరిగింది. 1917 నుండి భూమి కేసులు అలాగే1970 తరువాత ఎల్ టి ఆర్ కేసుల్ని అలాగే వడ్డీ వ్యాపారం ఆస్తుల కేసుల్ని ఈ యొక్క సివిల్ కోర్టులోనే విచారణ చేస్తున్నారు

- మొబైల్ కోర్టులు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జీవో ఎంఎస్ నెంబర్ 406 ప్రకారం 1990 సంవత్సరంలో మొబైల్ కోర్టులను ఏర్పాటు చేసినారు ముఖ్య కారణం ఆదివాసుల నివాస ప్రాంతాల వద్ద వేగంగా సులభంగా మరియు తక్కువ ఖర్చులతో న్యాయం అందించవచ్చు భౌగోళిక అడ్డంకులను అధిగమించటం ఆర్థిక భారం తగ్గించడం త్వరగా న్యాయం అమలు చేయడం రహదారులను మార్గాలను తగ్గించటం చట్టాల పైన అవగాహన కల్పించడం ఆదివాసులకు లిఖిత ఆధారాలు ఉండవు కాబట్టి ఓరల్ ఎవిడెన్స్ సాక్షాలను తీసుకోవడం కొరకు ఏర్పాటు చేసినారు ఈ మొబైల్ కోర్టులు తెలంగాణ ప్రభుత్వం జీవో ఆర్ టి నెంబర్ 70 ద్వారా 2026 న ఆగిపోయినాయి ఆ షెడ్యూల్ ప్రాంతాలు 14 అవి 1. భద్రాచలం 2.కొత్తగూడెం 3.కల్లూరు 4.మహబూబాబాద్ 5.ములుగు 6.నర్సంపేట 7.ఉట్నూరు 8.అసిఫాబాద్ 9.ఆదిలాబాద్ 9. కాగజ్ నగర్10. మంచిర్యాల11. 12.బెల్లంపల్లి 13.భైంసా 14.అచ్చంపేట మొదలైన ప్రాంతాలలో ఆగిపోయినవి . ఈ కేసులను ఆర్డిఓ లకు సబ్ కలెక్టర్ లకు బదిలీ చేసిన్నారు.ఇలా బదిలీ చేయడం వల్ల ఒక భద్రాచలం మొబైల్ కోర్టులోని 6000 కేసులు ఆగిపోయినాయి. కేసులు ఆలస్యం కావడం జరుగుతుంది. కాబట్టి ప్రత్యేకమైన అధికారిని నియమించాలి.అని మొబైల్ కోర్టు పెట్టాలని భద్రాచలం బార్ సోసియేషన్ ఆధ్వర్యంలో మరియు ఆందోళన నిరసనకార్యక్రమాలు చేపట్టినారు అలాగే భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో కేసు కూడా వేయడం జరిగింది. దీనిపైన ప్రజాప్రతినిధులు ఆదివాసి సంఘాలు రాజకీయ పార్టీలు మొబైల్ కోర్టులను మళ్లీ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి.

భారతీయ నాగరికత సురక్ష సంహిత 2023 (సి ఆర్ పి సి 1973)

చిన్న చిన్న గొడవలు మరియు దాడులు మహిళలపై - వేధింపులు అటవీ మరియు ఎక్సైజ్ చట్టాలు ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు క్రిమినల్ కేసుల్ని రెవిన్యూ అధికారులే విచారణ చేపట్టేవారు తీర్పులు ఇచ్చేవారు 2004 సంవత్సరం తర్వాత సివిల్ జ్యూడిషల్ వేరుచేసి జ్యుడీషియల్ కోర్టుల ద్వారానే క్రిమినల్ కేసుల్ని విచారణ చేసి తీర్పులు ఇచ్చేవారు దానివల్ల నా ఆదివాసి ప్రాంతాలలోచిన్నచిన్న కేసులు



పరిష్కారం ప్రజలకు త్వరగా న్యాయం జరగటం ఆలస్యం అవుతుంది. అయితే భారత ప్రభుత్వం 2008లో భారత పార్లమెంటు గ్రామ న్యాయాల చట్టం చేసినారు దాన్ని 2009 లో అమలు చేసినారు ఈ కోర్టులు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ త్వరగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. దానివలన న్యాయపరంగా గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళటం వల్ల సమయం ఆలస్యం ఖర్చులు తగ్గుతుంది అలాగే కేసులు త్వరగా పరిష్కారం అవుతాయి. రెండు సంవత్సరాలలోపు నేర శిక్ష పడే కేసులను చిన్నచిన్న తగాదాలు గొడవలు దొంగతనాలు వంటి నేరాలను విచారిస్తాయి. ఈ కోర్టులో మెజిస్ట్రేట్ కు ఫస్ట్ క్లాసు జ్యూడిషల్ మెజిస్ట్రేట్ హోదా ఉంటుంది.ఈ కోర్టులు తక్కువ ఫీజుతో పరిష్కరిస్తాయి ఈ కోర్టులు కఠినమైన ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ను అంతగా పరిగణంలోకి తీసుకోరు.సహజ నాయ సూత్రాల ఆధారంగా సరళమైన పద్ధతిలో విచారణ చేస్తాయి ఈ కేసుల్ని ఆరు నెలల్లో విచారణ జరుగుతాయి న్యాయం జరగని వారు పై కోర్టుకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణలో 55 ఆంధ్రప్రదేశ్ లో 42 గ్రామ న్యాయ కోర్టులుకు నోటిఫికేషన్ కూడా ఇచ్చారు కానీ ఇంతవరకు ఒక్క కోర్టు కూడా ప్రారంభించలేదు ప్రస్తుతానికి ఈ కోర్టులు దేశం మొత్తములో 5000 కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంటే కేవలం మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రమే ఉన్నాయి మన యొక్క తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ 55ఆంధ్ర ప్రదేశ్42 గ్రామ న-న్యాయాలు పెట్టాలని నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. కానీ ఎక్కడ కూడా ప్రారంభించలేదు. గ్రామ న్యాయాలు ఏర్పాటు చేయాలి అని ప్రతి రాజకీయ పార్టీలు ప్రజలు ఆదివాసీ సంసంఘాలు ఇతర సంఘాలు పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేయాలి ఎమ్మెల్యేలు ఎంపీలు పార్లమెంటు అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడి అమలు చేయాలని ఆయన అన్నారు..

- చింత సమ్మయ్య అడ్వకేట్

ఎం . ఏ , ఎల్ ఎల్..ఎం , హెచ్ పి టి..

భద్రాచలం వైద్య సేవల్లో మరో ముందడుగు

వైద్య సదుపాయాల విస్తరణకు ఎమ్మెల్యే,

ఐటీడీఏ పీఓ పరిశీలన.

భద్రాచలం, నవంబర్ 6 (సూర్యోదయ వార్త ప్రతినిధి):



భద్రాచలం ఏరియా ఆసుపత్రికి ప్రభుత్వం అధునాతన తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్‌తోపాటు సీటీ స్కానింగ్ సదుపాయాన్ని మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శుక్రవారం వారు ఆసుపత్రిని సందర్శించి, ఈ సదుపాయాల ఏర్పాటుకు అనువైన భవనాలు, స్థలాలను పరిశీలించారు.

నాలుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలందించే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి నిత్యం రోగులు వస్తుంటారని వారు పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు ఆసుపత్రిలోనే అందేలా ఆధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. సీటీ స్కాన్ రేడియాలజీ హబ్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని వైద్యాధికారులకు సూచించారు.ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన వారు వైద్య సేవలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న చికిత్సపై అభిప్రాయాలు, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. టీ-హబ్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను ఆరా తీసి, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. సైదులు, ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. రాజశేఖర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ మధుకర్, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.6.80 కోట్ల నిధులు..

- ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా నాయకురాలు సీతక్క..
- పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



మంగపేట,నవంబర్ 06:(సూర్యోదయ వార్త.)
– ములుగు జిల్లా మంగపేట మండలంలోని గిరిజన గూడాల అభివృద్ధికి ట్రైబల్ వెల్ఫేర్ గ్రాంట్ ద్వారా ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం రూ.6.80 కోట్ల భారీ నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కకు పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మంగపేట మండలంలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.6.80 కోట్ల నిధులు కేటాయించడం పట్ల మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై మంత్రి చూపుతున్న ప్రత్యేక చొరవ,గిరిజన ప్రజల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు.మంత్రి సీతక్క నాయకత్వంలో మంగపేట మండలం అభివృద్ధి,సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతోందని,కేటాయించిన నిధులతో గిరిజన గూడాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడి గ్రామాల రూపురేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గిరిజన గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ,ప్రజల అవసరాలను గుర్తించి భారీగా నిధులు కేటాయించిన మంత్రి సీతక్కకు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమరం సారయ్య,మాజీ ఎంపీటీసీ,ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలయ్య,బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ సున్నం ఆనంద్,కబ్బాక లక్ష్మణ్, కురసం రమేష్,కోరం లక్ష్మీపతి,పోదేం నాగేష్,కొమరం నాగేశ్వరరావు,కోరేం మొగిలి,చీమల శ్రీను,మోడెం సత్యం,యాలం నాగేష్,పునేం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

పినపాక మండలంలో జాబ్ కార్డుల కోసం గ్రామసభలు



పినపాక , నవంబర్ 6 (సూర్యోదయం వార్త)
పినపాక మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో వివిజి రామ్ జీ జాబ్ కార్డుల దరఖాస్తుల స్వీకరణకు గ్రామసభలు నిర్వహించారు. పినపాక ఎంపీడీఓ సంకీర్త్ ఆదేశాలతో జాబ్ కార్డులు లేని వారికి కొత్త కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడంతో పాటు, ప్రస్తుత కార్డుల్లో పేర్ల చేర్పులు, మార్పులకు సంబంధించిన దరఖాస్తులను తీసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామసభలో సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన విదేశీ అధికారులు...



వెంకటాపూర్. ములుగు. నవంబర్.06 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట లోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయాన్ని శుక్రవారం వివిధ దేశాలకు చెందిన 25 మంది అధికారులు సందర్శించారు. ఆలయ ఈవో . ఇమ్మడి భాస్కర్ వారికి స్వాగతం పలికారు. అర్చకులు హరీష్ శర్మ రామలింగేశ్వర స్వామికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ద్వారా ఆలయ చరిత్ర. శిల్ప సంపద గురించి అడిగి తెలుసుకున్నారు. రామప్ప శిల్పాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు..

పదవ తరగతి ఉత్తమ ఫలితాల సాధనకు తల్లితండ్రుల పాత్ర కీలకం.

ఎం ఈ ఓ - గడ్డి శ్రీనివాస్.



తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 06 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)
ములుగు జిల్లా తాడ్వాయి మండలం కటాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల లొ హెచ్ఎం బాణాల సుధాకర్ ఆధ్వర్యంలో 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలంటే తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.. తల్లిదండ్రులు ఈ నాలుగు నెలల కాలం పాటు విద్యార్థులకు ఇంటి దగ్గర ఎక్కువ పని చెప్పకుండా,సరిగ్గా చదువుతున్నారో లేదో చూడాలని ఆయన కోరారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పదవ తరగతి ఫలితాల కోసం సూచనలు అందించారు...

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం.

మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు కేజీబీవీలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మరియు ఉపాధ్యాయులతో ప్రత్యేకముగా సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నాము. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలలో ఇవాల్టి నుంచి సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి వారిని ంంఎ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏ ఏపీసీ చైర్పర్సన్ పులి భాగ్యలక్ష్మి ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ ఉపాధ్యాయులు సక్రూ, సమయ్య, జీవన్ లాల్, పాపారావు,రాజేష్, జైపాల్ వెంకటేశ్వర్లు, శ్రీదేవి విద్యార్థులు. తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు...

గ్రామాల అభివృద్ధి పనులకే ప్రాధాన్యమివ్వాలి

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే సిమెంట్..
- త్వరలో అర్హులకు నూతన పింఛన్లు.
- వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు..
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి -దనసరి అనసూయ సీతక్క





వెంకటాపూర్. ములుగు జిల్లా. నవంబర్ 06 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)
గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకే ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. పేదల సంక్షేమంతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం నారాయణగిరిపల్లెలో ఐటీడీఏ ఏటూరు నాగారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి సీతక్క ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రారంభించారు.అనంతరం రామాంజపురం గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ ఎస్‌సీపీ, ప్లెయిన్ నిధులు రూ.135 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలను మంత్రి ప్రారంభించారు. అలాగే సీఆర్ఆర్ 2025--26 నిధులు రూ.150 లక్షల అంచనా వ్యయంతో రామాంజపురం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వినాయక రైస్‌మిల్ పంచముఖాలయం వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభించారు.తదనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై, లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నారాయణగిరిపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఇప్పటివరకు దాదాపు రూ.కోటిన్నర నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వాడలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించేందుకు పాలకవర్గం సమావేశమై తీర్మానాలు చేయాలని సూచించారు. ఆలయాలకు వెళ్లే దారులతోపాటు గ్రామ అవసరాలను ప్రాధాన్య క్రమంలో గుర్తించి ప్రతిపాదనలు అందజేస్తే, ఆయా పనులకు నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. మహిళా సంఘాల భవనాలు, పాఠశాల ప్రహరీలు, యువతకు గ్రంథాలయ భవనం, చెరువుల కాలువలు తదితర అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించాలని తెలిపారు. గ్రామంలో వివాహాలు నిర్వహించుకునేందుకు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఇళ్లు లేని అర్హులను గుర్తించి వారికి కూడా ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు అందిస్తోందని పేర్కొన్నారు. నిర్మాణ వ్యయం పేదలకు భారం కాకుండా తక్కువ ధరకు సిమెంట్ అందించే సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.బహిరంగ మార్కెట్‌లో బస్తా సిమెంట్ ధర దాదాపు రూ.300 నుంచి రూ.350 వరకు ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.230 నుంచి రూ.250కే అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంట్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించి, ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేలా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా దాదాపు నాలుగున్నర లక్షల మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి కొత్త లబ్ధిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో రేషన్‌కార్డులు పొందని అర్హులకు కూడా నూతన కార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు సులభంగా వెంట తీసుకెళ్లేందుకు అనువుగా స్మార్ట్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు.కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని మంత్రి పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించడం ద్వారా వారికి కుటుంబంలో భద్రతతోపాటు గౌరవం కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. మహిళలు ఆత్మగౌరవంతో జీవించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు .ప్రజాప్రతినిధులు గ్రామ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వారంలో మూడు నుంచి నాలుగు రోజులు ములుగు జిల్లాలోనే పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు మంత్రి తెలిపారు. సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఆదర్శ గ్రామంగా ఎంపికైతే రూ.కోటి నిధులు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, తహసిల్దార్ గిరిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

అటవీ సంరక్షణ.. వన్యప్రాణుల రక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

- వన్యప్రాణుల వేట, అటవీ అగ్ని ప్రమాదాల నివారణకు సంయుక్త ప్రణాళిక రూపొందించాలి.
- గుత్తికోయలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలి..
- ములుగు ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటక అభివృద్ధికి కృషి.
- ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ.
- రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఐఏఎస్





ములుగు. నవంబర్ 06 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)
అటవీ సంపదను కాపాడుతూ, వన్యప్రాణుల రక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. వన్యప్రాణుల వేట, అటవీ అగ్ని ప్రమాదాలను నివారించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు, అటవీ శాఖలు సమన్వయంతో సంయుక్త ప్రణాళిక రూపొందించాలని సూచించారు.శుక్రవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాలతో కలిసి తాడ్వాయి అటవీ ప్రాంతం, ఏటూరునాగారం అభయారణ్యం, జలగలంచ దుర్గం గుట్ట ప్రాంతం, కొండాయి ఫారెస్ట్ వాచ్ టవర్ గుత్తికోయ హాబిటేషన్ ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల విశిష్టతలు, అటవీ సంరక్షణ చర్యలు, పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ, ప్రస్తుత పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ములుగు జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని సుందరమైన ప్రకృతి, తాడ్వాయి, ఏటూరునాగారం ప్రాంతాల్లోని అటవీ అందాలను పరిశీలించాలని నిర్ణయించుకున్నానని, అందులో భాగంగానే ఈ పర్యటన చేపట్టినట్లు పేర్కొన్నారు. దట్టమైన అడవులు, సమృద్ధమైన జీవవైవిధ్యం ములుగు జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతున్నాయని అన్నారు.వన్యప్రాణులను వేటాడటం అమానవీయమని, చట్టవిరుద్ధమైన ఇటువంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని తెలిపారు. ఇటీవల ఒక అడవి దున్నను వేటాడిన ఘటనను జిల్లా అటవీ అధికారి తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న వారిని గుర్తించి, వాటి వెనుక ఉన్న కారణాలను సమగ్రంగా పరిశీలించి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వన్యప్రాణుల రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వేటను అరికట్టేందుకు పోలీసు, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అటవీ అగ్ని ప్రమాదాలు జరిగిన తర్వాత వేగంగా స్పందించడం ఎంత అవసరమో, అసలు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అంతకంటే ముఖ్యమని పేర్కొన్నారు. వన్యప్రాణుల వేట, అగ్ని ప్రమాదాల నివారణకు కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, అటవీ సంరక్షణాధికారులు సంయుక్తంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గుత్తికోయల గుంపును సందర్శించి, వారి జీవన పరిస్థితులు, ఉపాధి అవకాశాలను పరిశీలించినట్లు చెప్పారు. అడవులను నరికివేయకుండా జీవనోపాధి పొందేందుకు వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించవచ్చనే అంశంపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. అడవులను నరికివేయడం చట్టవిరుద్ధమని, అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని వారికి వివరించారు. అటవీ సంపదకు నష్టం కలిగించకుండా ఇతర ఉపాధి మార్గాల ద్వారా జీవనోపాధి పొందాలని సూచించారు. అభయారణ్యాన్ని మరింత మెరుగ్గా సంరక్షిస్తూ అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలను కూడా పరిశీలించినట్లు పేర్కొన్నారు.ప్రకృతి, అటవీ సంపదతోపాటు చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలు ములుగు జిల్లాలో ఉన్నాయని అన్నారు. అటవీ సంరక్షణ, పర్యాటక అభివృద్ధి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తే జిల్లాలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పర్యటనలో పరిశీలించిన అంశాలపై రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్కతో చర్చించి, ఆమె సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌కు తిరిగి వెళ్లిన అనంతరం జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావాలపై ముందస్తు కార్యాచరణ అవసరమని జయేశ్ రంజన్ తెలిపారు. వచ్చే నెల హైదరాబాద్‌లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌లో ఈ అంశంపై ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, అటవీ జీవులతోపాటు అధిక ఉష్ణోగ్రతల్లో ఆరుబయట పనిచేసే కార్మికులు, గిగ్ వర్కర్లపై పడే ప్రభావాలను చర్చించనున్నట్లు వివరించారు. నిపుణుల సలహాలు, ఇతర ప్రాంతాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాల ఆధారంగా తక్షణ, ఏడాది, ఐదేళ్ల కాలానికి అవసరమైన చర్యలను పరిశీలిస్తామని తెలిపారు. ప్రభావం తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందుగానే సన్నద్ధమవుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి హక్కు పత్రాలు, విద్యుత్ శాఖ డిఈకి అందచేత..

- మంత్రి సీతక్క చొరవతో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం.
- మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.చెట్టుపల్లి వెంకటేశ్వర్లు



మంగపేట,నవంబర్ 06:(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమి హక్కు పత్రాలు,గ్రామసభ తీర్మాన పత్రాలను మండల పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మార్వో తోట రవీందర్ సమక్షంలో విద్యుత్ శాఖ డీఈ పూర్ణచందర్‌కు అందజేశారు.రామచంద్రునిపేట గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి. డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రూ.3 కోట్ల 24 లక్షల 72 వేల నిధులను కేటాయించడం జరిగింది.రాజుపేట కేంద్రంగా రామచంద్రునిపేట గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు మార్గం సుగమం కానుంది.ముఖ్యంగా రైతులు,గృహ వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తగ్గనున్నాయి.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మండలంలోని అభివృద్ధి పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయని,రామచంద్రునిపేట సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య,రామచంద్రునిపేట మాజీ ఉప సర్పంచ్ వెంగల బుచ్చిరెడ్డి,విద్యుత్ శాఖ సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు..

తిమ్మంపేటలో హలో నేతకాని చలో ఉస్మానియా పోస్టర్ ఆవిష్కరణ...



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 06 (సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో హలో నేతకాని చలో ఉస్మానియా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల నవంబర్ 15న మీరు హైదరాబాదులో నిర్వహించే మహాసభ కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు. కాంతారావు .. జిల్లా ఉపాధ్యక్షులు. పూసం నరసింహారావు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణలో ఎస్సీ ఉపకులతో అతిపెద్ద జనాభా కలిగిన నేతకాని జాతికి జనాభా ప్రాతిపదిక ప్రకారం అవకాశాలు కల్పించకపోవడంతో నష్టపోతున్నామని అన్నారు..

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం.

- రొయ్యూరులో ప్రత్యేక సమావేశం.
- గ్రామ కమిటీ ఏర్పాటుపై నాయకులు, కార్యకర్తలతో విస్తృత చర్చ.
- పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలకే పదవులు, తగిన గుర్తింపు..
- గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకుల పిలుపు..



ఏటూరునాగారం, నవంబర్ 06(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధిశ్రీ

– కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మండల పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా త్వరలో ఏర్పాటు చేయనున్న రొయ్యూరు గ్రామ కాంగ్రెస్ కమిటీపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. గ్రామంలో పార్టీ పరిస్థితి, కార్యకర్తల భాగస్వామ్యం, ప్రజలతో నాయకుల అనుబంధం, భవిష్యత్తులో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత, గుర్తింపు కల్పిస్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామ కమిటీల ఏర్పాటు ద్వారా పార్టీకి క్షేత్రస్థాయిలో మరింత బలం చేకూరుతుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై నిరంతరం స్పందించాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, ఆర్టీఏ సభ్యులు వసంత శ్రీనివాస్ యాదవ్, కే.రంజిత్, చేలా వినయ్ కుమార్, వావిలాల ఎల్లయ్య, కొండగొర్ల పోషయ్య, వంగపట్ల రవి యాదవ్, సరికొప్పుల శ్రీనివాస్, వాసం రాంబాబు, దొంగిరి మధుబాబు, సర్పంచులు కావిరి అర్జున్, గద్దల నవీన్, రొయ్యూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా

శిథిలావస్థలో అంగన్వాడీ కేంద్రం.. పిల్లల భద్రత గాలిలో దీపమేనా?

- ఏళ్లు గడుస్తున్నా నెరవేరని నూతన భవనం ప్రతిపాదనలు
- పెచ్చులు ఊడి పడతాయనే భయంతో అద్దె భవనంలోకి తరలింపు
- మండలంలో సగానికి పైగా అద్దె భవనాల్లోనే అంగన్వాడీ కేంద్రాలు
- అధికారుల నిర్లక్ష్యంపై 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి ఆవేదన





సుజాతనగర్ సూర్యోదయ వార్త నవంబర్ 06 :

మండలం లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణకు వేదికగా నిలవాల్సిన అంగన్వాడీ కేంద్రాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. సుజాతనగర్ మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది. మరోవైపు ఉన్న భవనాలు సైతం శిథిలావస్థకు చేరడంతో చిన్నారులు, బాలింతల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. సుజాతనగర్ 1వ అంగన్వాడీ కేంద్రం భవనం శిథిలావస్థకు చేరడంతో పైకప్పు పెచ్చులు ఊడి చిన్నారులపై పడే ప్రమాదం ఉందని గతంలోనే గుర్తించారు. దీంతో ప్రమాదాన్ని నివారించేందుకు కేంద్రాన్ని ఖాళీ చేయించి అద్దె భవనంలోకి మార్చారు. అయితే కొత్త భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో సుజాతనగర్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలోనే అంగన్వాడీ కేంద్రం దుస్థితిపై ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. అనంతరం సుజాతనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైనప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదు. పాత ప్రతిపాదనలు కార్యరూపం దాల్చకపోవడంతో కేంద్రానికి నూతన భవనం ఎప్పుడు నిర్మిస్తారనే దానిపై స్పష్టత లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సుజాతనగర్ 1వ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి శిథిలావస్థకు చేరిన భవనాన్ని పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ వచ్చే కేంద్రాల్లో ఇలాంటి దుస్థితి ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. సుజాతనగర్ మండలంలో సగానికి పైగా అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి కోరారు.

ఎల్‌ని ప్రభావం వల్ల గొర్రెల మేకల మేతకు ప్రభుత్వం నుండి దాన అందించాలి

- నీటి తొట్లు గ్రామంలో ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వం పి.పి.ఆర్ ఇంజక్షన్లు,నట్టల మందులు,గాళ్ళ మందులు,సొల్లు టీకాలు,బొబ్బ రోగం టీకాలు తక్షణమే అందించాలి
- జీఎంపీస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్



సుజాత నగర్ సూర్యోదయ వార్త నవంబర్ 06:

గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గొర్రె కాపర్ల సమస్యల స్థితిగతులపై సర్వేలు చేయాలని పిలుపునిచ్చింది పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గరిబ్ పేట గ్రామంలో సంఘం జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు మాట్లాడుతూ ఎల్ ని తో ఈ సంవత్సరం వర్షపాతం తక్కువ పడటం వల్ల గొర్రెలకు మేకలకు మేతకు ఇబ్బందులు ఎదురవుతాయని. త్రాగునీరు కూడా ఇప్పటికే వాగులు వంకలు అడుగంటుతున్నాయని అన్నారు కావున ప్రభుత్వం గొర్రెలకు మేకలకు మేతకు దాన సౌకర్యం కల్పించాలని గ్రామ శివారులో నీటి తొట్లు ఏర్పాటు చేయాలని, గొర్రెలకు మేకలకు ఇన్సూరెన్స్ కల్పించాలని, గొర్రె కాపరులు గొర్రెలు మేపుకుంటూ రోజుకు 30 నుంచి 50 కిలోమీటర్ల దూరం గొర్రెల మేత కోసం తిరుగుతున్నారు వారికి 50 సంవత్సరాలకి మోకాళ్ళ చిప్పలు అరిగిపోయి మంచాన పడుతున్నారు కావున ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు మరియు చేనేత కార్మికులకు పెన్షన్ ఇస్తున్నట్టు గొర్రెకాపర్ల కూడా 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి 5000/ రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. గొర్రెల వృత్తినే నమ్ముకొని గొర్లు కాస్తున్న గొర్రె కాపర్లు ప్రమాదవశాస్తూ చనిపోతే ఎక్స్‌గ్రేయా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని గొర్రె కాపరులలో ఇల్లు కూడా సరేగా లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం గొర్రెలకు మేకలకు 2026 సంవత్సరంలో ఒక్కసారి నట్టల మంది ఇచ్చింది తప్ప ఇప్పటివరకు ప్రభుత్వం నుండి మందులు అందలేదు కావున ఇప్పటికైనా ప్రభుత్వం పశువుల హాస్పిటల్ కు పి.పి.ఆర్ ఇంజక్షన్లు,నట్టల మందులు,గాళ్ళ మందులు,సొల్లు టీకాలు,బొబ్బ రోగం టీకాలు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జక్కుల రాజు,ఏనూకూర్తి వీరయ్య,గిల్లాక అశోక్,రేకా ఐలయ్య, కట్టబోయిన వీరయ్య, మార్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

చలో హైదరాబాద్ డిసెంబర్ 9

- లక్ష విల్లంబులతో తుడుందెబ్బ బహిరంగ సభ
- లక్ష విల్లంబులతో అంబలి బుర్రలతో సాంప్రదాయక మూలలతో వస్తున్నాం
- హైదరాబాద్ గడ్డమీద తాడోపేడోతెలుసుకుందాం.
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్.
- తెలంగాణలో ST C²_Ô□ అంశంపై జ్యుడిషరి కమీషన్ వేసి రాజ్యాంగబద్ధమైన సమీక్ష చేపట్టాలి.



ములుగు. నవంబర్ 06(సూర్యోదయ వార్త)

– నేడు ములుగు జిల్లా కేంద్రం లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి తుడుందెబ్బ జిల్లా కమిటి ల, మరియు రాష్ట్ర జాతీయ కమిటీ ముఖ్య నేతలతో చలో డిసెంబర్ – 9 నీ బారి బహిరంగ సభ ను పురస్కరించుకొని రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిశ బాల కృష్ణ గారి అధ్యక్షతన సమావేశం జరిగిందీ. ఈ సమావేశానికి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు రాష్ట్ర ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోరగట్ల లక్ష్మణ్, కుడిమేత సమ్మయ్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి రేగ గణేష్ ఏఎంఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు వట్టం సుభద్ర లు పాల్గొన్నారు అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో నీవసిస్తున్న ఆదివాసీ ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు సంపూర్ణంగా అమలు కావాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 సంవత్సరాలైనా ఆదివాసీల బతుకులు దినదిన గండం గా మారాయని అన్నారు తెలంగాణ రాకముందు "ఆంధ్రా గో బ్యాక్" నీళ్లు, నియామకాలు, నిధులు వనరులు దోసుకున్నారని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు తెలంగాణ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నది నుండి కాళేశ్వరం అన్నారం మేడిగడ్డ తుపాకుల గూడెం దేవాదుల సీతారామ ప్రాజెక్ట్ లు కట్టి 82న్నర లక్షల ఎకరాలకు గోదావరి నీటిని మూడు పంటలకు మైదాన ప్రాంతాలకు తీసుకెళ్తూ ఆదివాసీలకు ఒక ఎకరం నీరు ఇవ్వకుండా నీటి దోపిడి చేస్తున్నారు.నూతన జోనల్ విధానం పేరిట ఆదివాసీల ఉద్యోగాలను జనరల్ రిజర్వేషన్ అమలు చేస్తూ ఐటిడిఏ ఏజెన్సీ ఉద్యోగాలను లూటీ చేస్తున్నారు. తెలంగాణ రాక ముందు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఐటిడిల ద్వార 29 శాఖలలో 29 శాఖలు ప్రత్యేక జీవోలు అమలు చేస్తూ ఏజెన్సీ సర్టిఫికెట్ ద్వారా ఆదివాసులకు ఉద్యోగాలు ఇచ్చేది కాని వాటిని కాలరాశి ఆదివాసిని ఆగం చేస్తుంది తెలంగాణ గోదావరి ఇసుక కేటీపీఎస్, బిటిపీఎస్, కరెంటు భద్రాచలం పేపర్ ఓపెన్ కాస్ట్ మైన్ దేవపూర్ సిమెంట్ అన్ని ఫ్యాక్టరీల నుండి కంపెనీల నుండి వేల కోట్ల రూపాయలు తెలంగాణ రెవెన్యూ ఆదాయం కింద జమ చేసి ఆదివాసీలకు ఒక రూపాయి ఇవ్వకుండా ఆగం చేస్తున్నారని అన్నారు.1976లో అక్రమంగా ఎస్టీ జాబితాలకు వచ్చిన లంబాడీలు స్వీపర్ స్థాయి నుంచి ఐఏఎస్ ఉద్యోగాల వరకు పాఠశాల విద్య నుండి ఎన్ఐటి ఐఐటి ఎయిమ్స్ ఎంబిబిఎస్ ఇంజనీరింగ్ లలో 50 ఏళ్లుగా దారుణంగా ఆదివాసీల ను దోచుక తింటున్నారు. మహారాష్ట్ర చత్తీస్గడ్ కర్ణాటక రాజస్థాన్ ల నుంచి అసంఖ్యాకంగా వలస తెలంగాణకు చేరి రిజర్వేషన్లను కొల్లగొడుతున్న ఏ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలు పట్టించుకునే పరిస్థితి లేదు అక్రమంగా నా జాబితాలో కొనసాగుతున్న లంబాడీలను ఎస్టీల నుంచి తొలగించాలని తుడుం దెబ్బ డిమాండ్ చేస్తూ "లక్ష విల్లంబులతో "డిసెంబర్ 9న" భారీ బహిరంగ సభ నిర్వహిస్తుంది ఇటీవల కాలంలో నాగర్ కర్నూల్ లో లంబాడీల సభలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ వెనుక ఆదివాసి తెగలు ఎవరు లేరని ఆదివాసీలు లంబాడీలు ఏం చేయలేరని సవాల్ విసిరారు "డిసెంబర్ 9న తుడుం దెబ్బ లక్ష మంది" తో బహిరంగ సభ వెళితే లంబాడీలు డిసెంబర్ 9న 5 లక్షల మందితో బహిరంగ సభ పెట్టి లంబాడీల సత్తా చాటుతామని సవాలు విసిరారు సవాల్ స్వీకరిస్తున్నట్టు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ తెలిపారు డిసెంబర్ 9న తాడోపేడో తేల్చుకుందామని లక్ష విలంబలతో లంబాడీలను ఎస్టీలను తొలగించడం కోసమే మా ప్రయాణం హైదరాబాద్ కి సాగుతుందని నీకు దమ్ముంటే అదే తేదీన 5 లక్షల మందితో సభ నిర్వహించి చూపెట్టాలని అన్నారు మాది ఆగమైపోతున్న ఆదివాసీల అస్తిత్వ సభ అని నీది రిజర్వేషన్లను నున్నగా తిని ఆక్రోషంతో నిర్వహించే బహిరంగ సభ అని గుర్తుపెట్టుకోవాలని అన్నారు కర్ణాటకలో పుట్టిన సేవాలాల్ ఆంధ్రప్రదేశ్లో నివాసం ఉండి తెలంగాణలో ఎలా నీకు ఆరాధ్యమయ్యాడు సమాధానం చెప్పాలన్నాడు. సేవాలాల్ అంత గొప్పవాడు అయితే కర్ణాటకలో ఎందుకు ఆయన వర్ధంతిలు అధికారికంగా ప్రభుత్వం చేయడం లేదు? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎందుకు అధికారికంగా అయిన వర్ధంతులు అధికారికంగా చేయడం లేదు? సమాధానం చెప్పాలన్నాడు ఓట్ల కోసం కళ్ళు నెత్తికెక్కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ అధికారికంగా సెలవు ప్రకటించి కోట్ల రూపాయలు కేటాయించి మసిబూసి మారేడు కాయ చేస్తున్న విషయం నీకు తెలియదా అన్నారు ఆసియాలోని అతిపెద్ద ఆదివాసీల జాతర సమ్మక్క సారల జాతరకు సెలవులు ఉండవు కొమరం భీం వర్ధంతి కి సెలవులు ఉండవు కానీ సేవాలాల్ కు మాత్రం తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటిస్తుంది కుట్రలను తిప్పి కొడతామని తుడుం దెబ్బ హెచ్చరించింది నీకు తోక జాడించే ముచ్చట్లకు తుడుం దెబ్బ భయపడదని తుడుం దెబ్బ భయపడదని హెచ్చరించారు

– కల్తీ ఎల్లయ్య -- ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు..లి వట్టం సుభద్ర -- తుడుం దెబ్బ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షులు.లి నల్లబోయిన లక్ష్మణరావు తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు. పాయం కోటి – – ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి. పూనెం చంటి -- ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.. తూరసం చంటి – – జిల్లా నాయకులు.. కొప్పుల జగన్ -- జిల్లా ఉపాధ్యక్షులు. మట్టి కృష్ణ -- భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి. గడ్డం స్వరూప -- భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు.. కుంజ నర్సింగరావు -- మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు.. బొల్లి సారయ్య -- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.. కల్తీ శేఖర్ -- జిల్లా ప్రధాన కార్యదర్శి... దబ్బాగట్ల శ్రీకాంత్ -- ములుగు జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు.మడే సత్యనారాయణ -- భూపాలపల్లి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు.యాలం దేవేందర్ -- తుడుం దెబ్బ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గుండ్ల పాపారావు -- – అధివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ – పులిశ బాలకృష్ణ ములుగు జిల్లా ఇంచార్జికోరగట్ల లక్ష్మణ్ రావు రాష్ట్ర కార్యదర్శి.రేగ గణేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.